# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -296 పేజీలు - 08 వెల - 06/- బుధవారం 29 జనవరి 2025


## వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

**మోదీతో ఫోన్ కాల్ తర్వాత మీడియాతో అమెరికా ప్రెసిడెంట్**

**భారత ప్రధానితో ఫోన్ లో సుదీర్ఘంగా మాట్లాడానని వెల్లడి**

**రెండు దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని వివరణ**



**జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో అమెరికాలో పర్యటిస్తారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కు అభినందనలు తెలిపేందుకు మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ట్రంప్, మోదీల మధ్య సుదీర్ఘ సంభాషణ జరిగిందిమిగతాది 2లో...

## నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!



అమరావతి ,ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ, అత్యంత్తమ భారత అంతరిక్ష పరిశోధన సంస్థగా ఎదిగిన ఇస్రో.. తన 100వ ప్రయోగాన్ని బుధవారం చేపట్టనుంది. రాష్ట్రం లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్ ఎల్వీ-ఎఫ్15 రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి ఎగరనుంది. దేశీయంగా తయారు చేసిన ఈ క్రయోజనిక్ రాకెట్ ద్వారా.. మిగతాది 2లో...

## సూపర్ సిక్స్ పథకాలకు
# ఇక శుభం కార్డే

**డబ్బులుంటేనే పథకాలు అమలని బాబు సూక్తులు**

**చంద్రబాబు వ్యాఖ్యలపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫైర్**



**అమరావతి, జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు సోమవారం ఇచ్చిన ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనమని అన్నారు. మిగతాది

## కష్టపడ్డ వారికే
# పదవులు..!!

- జూన్‌లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ
- పదవులు పొందిన వారి పనితీరు పరిశీలన
- క్షేత్రస్థాయిలో పనిచేసిన వారినే ప్రోత్సహించాలి
- పార్టీ నేతలతో టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు స్పష్టీకరణ



**అమరావతి, జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** జూన్ లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ ఇన్‌ఛార్జ్‌లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

## జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్



2లో

ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడి

రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని వివరణ

చిన్నపిల్లలు, వృద్ధులపై లైంగిక దాడులు సిగ్గుపడాల్సిన విషయమన్న డీజీపీ

## 2022-24 కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయి

: ఏఎస్ఈఆర్

విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ నివేదిక



2లో

## ప్రతి శనివారం నో బ్యాగ్ డే

**పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేశ్ సమీక్ష**

**ఉపాధ్యాయ బదిలీ చట్టంపై చర్చ టీచర్లకు ఇకపై ఒకే యాప్..**



**అమరావతి, జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' అమలు చేయబోతున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై మంగళవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.పుస్తకాలు, బ్యాగుల బరువు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో విద్యార్థులకు యాక్టివిటీస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో చిన్నారుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు లోకేష్ సూచించారు.

## ఈ పిటిషన్‌పై ఒక్క మాట మాట్లాడిన జరిమానా వేస్తా

**సీనియర్ లాయర్ అయి ఉండి మీరేలా వస్తారని నిలదీత**

**చంద్రబాబుపై పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం... పిటిషన్ కొట్టివేత**

**అమరావతి, జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేసులను సీబీఐకి బదిలీ చేయాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. పిటిషన్ వేసిన బాలయ్య తరపు లాయర్‌పై సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది పనికిమాలని పిటిషన్ అంటూ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీనిపై ఒక్కమాట మాట్లాడినా భారీ జరిమానా విధిస్తామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. మిగతాది 2లో...



## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలే ప్రోత్సహిస్తాం
- ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి

**రంగారెడ్డి,జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో



# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)
ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ.3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ.150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపారవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్



చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపిస్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్లు ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు. ఎక్స్‌పీరియంలోని శిలాకృతులు మన హైదరాబాద్‌కు అందం తీసుకొస్తాయి. డబ్బులు, స్థలం ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ చేద్దామని అనుకుంటారు. ప్రభుత్వ అనుమతి తీసుకుని, పెద్ద మల్టీస్టోర్ బిల్డింగ్ కడితే, తరాలు నిలిచిపోతుంది. కానీ, రాందేవ్ తన మదిలో ఉన్న దాన్ని వాస్తవంలోకి తీసుకొచ్చారంటే నిజంగా హ్యాట్సాఫ్. 'ఇది షూటింగ్స్‌కు ఇస్తారా రాందేవ్' అని అడిగితే, 'ఫస్ట్ మీ మూవీ షూట్ అయితే ఇస్తా' అన్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్‌ను తీసుకొచ్చి స్టెప్పులు వేయాలంటే ఈ ఎండలో ఎలా ఉంటుందో. వచ్చే శీతాకాలంలో చూద్దాం. ఈలోగా వర్షాలు పడి, మరింత పచ్చదనం పెరుగుతుంది. ఒకట్రెండు ఏళ్లలో కంటికి ఇంపుగా ఉంటుంది. ప్రభుత్వం కూడా రాందేవ్ ఆలోచనలకు సహకారం అందించి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఎక్స్‌పీరియం హైదరాబాద్‌కు అద్భుతమైన ల్యాండ్ మార్క్ అవుతుంది. హైదరాబాద్ ఇల్లు అనుకుంటే, ఇంట్లో చక్కని పెయింటింగ్ పెట్టుకుంటే ఎలా ఉంటుందో ఈ రోజు ఎక్స్‌పీరియం అలాంటిది' అని చిరంజీవి అన్నారు.

# జిల్లాకో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్

**ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడి**

అమరావతి, **జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్నాయని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. వీటిని అరికట్టడానికి జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయన శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ ను నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీసుస్టేషన్ పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించి తద్వారా నేరస్థుల బారిన పడకుండా జాగ్రత్తపడేలా చూస్తున్నామని వివరించారు. ఇటీవల చిన్నపిల్లలపై, వృద్ధులపై లైంగిక దాడులు పెరుగుతున్నాయని, ఇది సభ్య సమాజం సిగ్గుపడాల్సిన విషయమని డీజీపీ అన్నారు.

గంజాయి నివారణకు ఈగల్..

రాష్ట్రంలో గంజాయి ఎక్కడ పట్టుబడినా మూలాలు మాత్రం ఉత్తరాంధ్రలోనే ఉంటున్నాయని డీజీపీ చెప్పారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ సంస్థను ఏర్పాటుచేసి ఎక్కడికక్కడ నియంత్రిస్తున్నట్లు వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా గంజాయి నిర్మూలన కోసం క్యాబినెట్ మంత్రులతో కమిటీని ఏర్పాటు చేసిందని డీజీపీ గుర్తుచేశారు.

టెక్నాలజీ సాయంతో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామని డీజీపీ తెలిపారు. ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా ఏదో ఒక కెమెరాలో రికార్డయ్యేలా సీసీ కెమెరాలను అమర్చుతున్నామని చెప్పారు. మార్చి 1 నాటికి మొత్తం లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకుని ఆ దిశగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం దాతలు, ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

# పార్టీకోసం కష్టపడ్డ వారికే పదవులు

(మొదటి పేజీ తరువాయి)
పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, ఈ విషయంలో వైకాపా తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాల ని నేతలకు సూచించారు. మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై వారితో చర్చించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని నిర్దేశిరచారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఖ।సనితినిజీనితి ःజీతి ఖ।బితిబితినీని: పేర్నినాని ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో ఏం జరిగిందంటేవ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు. ఏ స్థాయి వారు అయినా క్యూబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు.మెంబర్‌షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామని... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలకు ఇక శుభం కార్డే

(మొదటి పేజీ తరువాయి)
సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాఫ్ అని ఎద్దేవా చేశారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారని చంద్రబాబుపై షర్మిల మండిపడ్డారు. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలంటున్నారని.. మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు తీరు అని విమర్శించారు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆరోపించారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారని.. 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారని.. కోటిన్నర మంది మహిళలను మోసం చేశారని.. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, గత వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని చంద్రబాబు చెప్పారని షర్మిల గుర్తుచేశారు. జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే బాబు గారు.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరమని నిలదీశారు. 'సూపర్ సిక్స్' పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారమని ప్రశ్నించారు. రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే అని గుర్తుచేశారు. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరేనని.. తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని.. పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఏపీ కాంగ్రెస్ తరపున షర్మిల డిమాండ్ చేశారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోదీని పట్టుబట్టాలన్నారు. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాలని.. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్ళిందో తేల్చాలన్నారు. పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని సూచించారు.

## ఈ పిటిషన్‌పై ఒక్క మాట మాట్లాడిన జరిమానా వేస్తా

(మొదటి పేజీ తరువాయి)
ఈ పిటిషన్‌పై వాదించడానికి ఎలా వచ్చారని లాయర్ మహేంద్రసింగ్‌ను జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన కేసులను సీబీఐకి బదిలీ చేయాలని, ఆయన ప్రస్తుతం సీఎంగా ఉన్నారని కేసులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఒక్క మాట కూడా వినకుండానే ఈ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఇది పూర్తిగా పనికిమాలిన పిటిషన్ అంటూ జస్టిస్ బేలాయం త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీఐడీ నమోదు చేసిన ఏడు కేసులు సీబీఐకి బదిలీ చేయాలని ఏపీ హైకోర్టు న్యాయవాది బీ బాలయ్య పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరపున సీనియర్ లాయర్ మహేందర్ సింగ్ వాదనలు వినిపించేందుకు ముందుకు రాగా.. ఆయనపై కూడా జస్టిస్ త్రివేది తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీ జరిమాన విధిస్తామని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను వాదించేందుకు మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. వెంటనే ఆ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది.

## వచ్చే నెలలో మోదీ అమెరికాలో పర్యటిస్తారు: ట్రంప్

మోదీతో ఏం మాట్లాడారని అమెరికా మీడియా ప్రశ్నించగా ట్రంప్ స్పందిస్తూ.. మోదీ తనకు చిరకాల మిత్రుడని, ఇండియా అమెరికాల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మోదీని వైట్ హౌస్ కు ఆహ్వానించానని, బహుశా వచ్చే నెలలో ఆయన అమెరికా వస్తారని ట్రంప్ వివరించారు.కాగా, మోదీ, ట్రంప్ మంచి స్నేహితులు. ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో చివరి విదేశీ పర్యటనను భారత్ లోనే చేయడం విశేషం. 2020 ఫిబ్రవరిలో ట్రంప్ అహ్మదాబాద్ లో పర్యటించారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఈ నెల 21న ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన విదేశీ అధినేతలు ట్రంప్ కు ఫోన్ లో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## నేడు ఇస్రో మిషన్ ఏ100 ప్రయోగం!

ఎన్వీఎస్-02 అనే శాటిలైట్‌ను ఇస్రో అంతరి క్షంలోకి పంపించనుంది. అయితే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారు జామున 2.52 గంటలకు ప్రారంభం అయింది. 27 గంటల పాటు కొనసాగ నున్న ఈ కౌంట్‌డౌన్.. రేపు ఉదయం 6.23 గంటలకు ముగిసిన తర్వాత నింగిలోకి ప్రవేశించనుంది. ఈ జీఎస్ఎల్వీ-ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం కోసం ఇప్పటికే దాన్ని షార్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఈ జీఎస్ఎల్వీ- ఎఫ్15 రాకెట్.. 17వది కాగా.. దేశీయ క్రయోజెనిక్ స్టేజ్ కలిగిన 11వ రాకెట్ కావడం గమనార్హం. ఈ ప్రయోగం ద్వారా ఎన్వీఎస్-02.. ఉపగ్రహాన్ని జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ఇస్రో శాస్త్ర వేత్తలు ప్రవేశపెట్టనున్నారు. ఈ ప్రయోగం ద్వారా దేశీయ నావిగేషన్ వ్యవస్థ.. నావిక్ మరింత విస్తృతం కానుందని సైంటిస్ట్‌లు వెల్లడించారు.

## జగన్ పాలనా వైఫల్యాలనుంచి కోలుకునేలా కృషి

**ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలుకు చర్యలు**

**మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

గుంటూరు,, **జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** జగన్ పాలనలోని వైఫల్యాల నుంచి ఏపీ కోలుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించామని అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో జరగాల్సిన అంశాలపై జలవనరులు, వ్యవసాయం, నగర అభివృద్ధిపై సమీక్ష చేశామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతుకు సంపూర్ణ సహకారం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర అభివృద్ధిపై కూడా కొన్ని సమస్యలు చర్చకు వచ్చాయని.. వాటిపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## 2022-24 కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారాయి : ఏఎస్ఈఆర్

**విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ నివేదిక**

(మొదటి పేజీ తరువాయి)
2018-24 మధ్య విద్యా ప్రమాణాలపై ఏఎస్ఈఆర్ (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదికలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2022-24 మధ్య కాలంలో ఏపీలో విద్యా ప్రమాణాలు దిగజారినట్టు ఏఎస్ఈఆర్ పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు గణితంలో వెనుకబడి ఉన్నారని నివేదిక తెలిపింది. వారికి లెక్కలు చేయడం కూడా రావడంలేదని పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే 6 నుంచి 14 ఏళ్ల పిల్లలు 2018లో 63.2 శాతం ఉంటే... 2024 నాటికి అది 61.8 శాతానికి తగ్గిందని వివరించింది. 15 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల పాఠశాల నమోదు శాతం కూడా 2018లో 9 శాతం ఉంటే... 2024లో మరీ దారుణంగా 1.3 శాతానికి పడిపోయిందని ఏఎస్ఈఆర్ వెల్లడించింది. 3వ తరగతి చదివే పిల్లల్లో 2వ తరగతి పాఠ్యపుస్తకాలు చదివే సామర్థ్యం ఉన్న వారు 2018లో 22.4 శాతం ఉంటే... 2022లో 10.4 శాతానికి పడిపోయినట్టు వివరించింది.

# అధికారులు అలసత్వం వీడి వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలి

**గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి అవగాహన కల్పించండి**

**విద్యార్థులు వలసలు వెళ్లకుండా ఆపండి**

**అవసరమైన చోట సీజనల్ హాస్టళ్లను వెంటనే ఏర్పాటు చేయాలి**

**టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్)** అధికారులు అలసత్వం వీడి వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ,ఉపాధి హామీ ఏపిడీలు, ఏపిఓ లనుమంగళవారం ఉదయం ఉపాధి హామీ పథకం అమలుపై,వలసల నివారణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని మండలాల ఎంపిడిఓ లు, ఏపిడీలు, ఏపిఓ లతో లోతుగా సమీక్షించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వలసలు వెళుతున్నారని పత్రికల్లో తరచుగా కథనాలు వస్తున్నాయి..గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించడం కానీ, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్ లకు వెళ్లి వలసలు వెళ్లే వారితో మాట్లాడి ఆపడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లు కన్పించడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..ఈ అంశంలో అధికారుల్లో స్పందన లేదని, మేల్కొనాలని, వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాలకు వెళ్లి క్యాంపులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.. పిల్లల చదువులు భంగం కాకుండా తల్లిదండ్రులను ఒప్పించాలన్నారు.. అవసరమైన చోట సీజనల్ హాస్టళ్లను ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వలసలు నివారించేందుకు గాను వలసలు వెళ్తున్న గ్రామాలకు ఏపిఓ లు, ఎంపిడిఓ లు టీమ్ లుగా వెళ్లి కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనుల కల్పన, వేతనం గురించి, పిల్లల చదువులకు భంగం కలుగుతుందని వివరించే విధంగా పూర్తి స్థాయికి అవగాహన కల్పించాలన్నారు.. అందుకు సంబంధించిన ఫోటోలు, వివరాలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.




గత ఏడాదిలో ఇదే సమయానికి 88 వేల మందికి ఉపాధి పనులు కల్పిస్తే ఈ ఏడాది ఇదే సమయానికి కేవలం 53 వేల మందికే పనులు కల్పించారన్నారు..అధికారులు అలసత్వం తో ఉన్నారని, ఇలాగే ఉంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. రేపటి నుంచి గ్రామాలకు వెళ్లాలని,ప్రతి కూలీ తో మాట్లాడి, వలసలను ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. రెండు వారాల్లో పూర్తి స్థాయిలో పనులు కల్పించకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఉపాధి హామీ ఎపిడి లు సక్రమంగా పనిచేయడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. డివిజన్ ల వారీగా ఈ రెండు నెలలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రేపు సాయంత్రం లోపు సమర్పించాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు..

గత కొన్ని వారాల నుండి చెబుతున్నప్పటికీ కూడా కూలీలకు పనులు కల్పించడంలో ఎందుకు పురోగతి సాధించలేకపోతున్నారని, పనులు ఉన్నప్పటికీ, ఎందుకు పనులు కల్పించడం లేదని కలెక్టర్ ఆలూరు, చిప్పగిరి, దేవనకొండ, కోడుమూరు, ఎమ్మిగనూరు, కల్లూరు, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు, హొలగుంద, పత్తికొండ, వెల్దుర్తి, ఆస్పరి, సి.బెలగల్ మండలాలు ఎంపిడిఓ, ఏపీఓ లను ప్రశ్నించారు.. జనవరి 31 వ తేది నాటికి కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో తప్పకుండా పురోగతి సాధించాలని, లేదంటే సంబంధిత ఎంపిడిఓ, ఏపీఓ, ఏపీడి ల మీద చర్యలు తప్పవన్నారు.. అదే విధంగా ఫిబ్రవరి 15వ తేది నాటికి కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో 100 శాతం పురోగతి సాధించాలన్నారు.. ఈ రెండు నెలల్లో కూలీలకు వంద శాతం ఉపాధి పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.. వలసలు వెళుతున్న గ్రామాల వద్దకు వెళ్లి అక్కడున్న కూలీలతో మాట్లాడి ఉపాధి పనులు కల్పిస్తాం, వలసలు వెళ్లొద్దండి అని అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వలసలు వెళుతున్న గ్రామాలలో సీజనల్ వసతి గృహాలు లేనిచోట ప్రతిపాదనలు పంపాలని, వెంటనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు వలసలు వెళ్లకుండా ఎంఈవో లు కూడా బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఆదోని, తుగ్గలి, కోసిగి మండలాలు కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో 75 శాతం పురోగతి సాధించాయని,అయినప్పటికీ ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..డివిజన్ ల వారీగా ఎక్కడ పనులు జరుగుతున్నాయి?ఎక్కడ పనులు జరగడం లేదు? రానున్న రెండు నెలలకు సంబంధించి ఏ విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకున్నారు?ఎన్ని గ్రామాలను సందర్శించారు? అని కలెక్టర్ ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ఏపీడీలను ఆరా తీశారు??? మండలాల వారీగా సమీక్షలు నిర్వహించుకుని కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో ఇంకా చాలా పురోగతి తీసుకొని రావాలన్నారు.. వలసలు నివారించే విధంగా గ్రామాలను సందర్శించి కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.. ఎవరైనా వలసలు వెళ్లి ఉంటే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా డివిజన్ ల వారీగా ఏపీడీ లు తీసుకున్న చర్యలను తనకి సమర్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు..గోకులంల నిర్మాణాలు ఇప్పటివరకు 471 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని మండలం గోకులం నిర్మాణాల్లో వెనుకబడి ఉందని, త్వరతగతిన పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు..టెలికాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటరమణయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాన్ని నాశనం చేసిన ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల అదనంగా వసూలు చేస్తున్న నర్సింగ్ కళాశాలల గు ర్తింపు రద్దు చేయాలి :డివైఎఫ్ఐ**

కర్నూలు ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్) కర్నూల్ నగరంలోని ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాల యాజమాన్యం విద్యార్థిని కళాశాలకు రానివ్వకుండా బయటకు గెంటివేయడం, ప్రభుత్వ కోటాలో చేరిన విద్యార్థిని ఫీజు కట్టాలని వేధించి చివరికి పరీక్షకు అనుమతించకుండా ఆ విద్యార్థి జీవితాన్ని నాశనం చేశారని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ తెలిపారు. నగరంలో నర్సింగ్ కళాశాలలు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్దేశించిన ఫీజులకంటే అధికంగా వసూలు చేస్తున్నారని ఎందుకు అని ప్రశ్నించిన యూనిఫాము ప్రాక్టీస్ బస్సు ఫీజులు అని ఇలా రకరకాల పేర్లతో విద్యార్థుల నుండి భారీ మొత్తంలో వసూలు చేస్తున్న




కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను ఫీజుల పేరుతో వేధిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ప్రగల్బాలు పలుకుతున్న ప్రభుత్వాలు ఒక విద్యార్థిని పరీక్షలకే అనుమతించకపోతే ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. వెంటనే అక్రమంగా ప్రభుత్వం నిర్దేశించిన వాటికంటే అదనంగా వసూలు చేస్తున్న నర్సింగ్ కళాశాలల పైన అలాగే ఫీజుల పేరుతో వేధించి విద్యార్థి జీవితాన్ని నాశనం చేసిన ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంహెచ్ఓ మరియు కలెక్టర్ ఈ అంశం పైన విచారణ చేసి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి కుటుంబంతో కలిసి కాలేజీ ముందే ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

## ఎస్ .డబ్ల్యూ .ఎఫ్ నాయకునికి అవార్డు హర్షం



**కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీ.జీ.పీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ఏపీఎస్ఆర్టీసీ ద్వారకాతిరుమల రావు చేతుల మీదగా విజయవాడ హెడ్ ఆఫీస్ లో ఫైనాన్స్ సెక్షన్లో సూపరిండెంట్ గా పనిచేస్తున్న ఎస్. డబ్ల్యూ. ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె. దివాకర్ అవార్డు అందుకోవడం జరిగింది ఎస్ .డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర నాయకునికి అవార్డు రావడం పట్ల సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు ఎస్ .డబ్ల్యూ.ఎఫ్ రీజినల్ కార్యదర్శి సంజీవ రాయుడు ఎమ్మిగనూరు డిపో కార్యదర్శి ఆంజనేయులు కర్నూల్ 2 డిపో నాయకులు సుంకిరెడ్డి .ఎస్ ఆర్ కె రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్మిక కర్షక భవన్లో ఎస్ ఆర్ కే రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ అవార్డు ఎస్. డబ్ల్యూ.ఎఫ్ సంఘానికి ఎంతో కీర్తిని సాధించి పెట్టిందని అన్నారు. ఫైనాన్సు సెక్షన్లో సూపరిండెంట్ ఉన్న దివాకర్ అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేయడం ఎస్ .డబ్ల్యూ.ఎఫ్ క్రమశిక్షణ ద్వారా ఆమెకి అందిందని వారు అన్నారు 50 లక్షలకు పైగా సంస్థకు మిగులుబాటు చేసినందుకు అంకితభావంతో పనిచేసినందుకు ఆయన ఈ అవార్డును అందుకోవడం జరిగిందిఎస్ .డబ్ల్యూ. ఎఫ్ . కార్యకర్తలను నాయకులను నిబద్ధతతో పనిచేసే విధానాలను తీర్చిదిద్దుతుందని కొనియాడారు ఒకవైపు కార్మిక సమస్యలపై రాష్ట్రస్థాయిలో ఆందోళన చేస్తూనే పని పట్ల అంకిత భావంతో పని చేయడం అనేది అది ఎస్ డబ్ల్యూ ఎఫ్ కె సాధ్యమని వారు కొనియాడారు ఎస్. డబ్ల్యూ.ఎఫ్ లో ఉన్న నాయకులు కార్యకర్తలు మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల రావు దగ్గర నుండి అవార్డు అందుకున్న దివాకర్ ఎస్. డబ్ల్యూ.ఎఫ్ రీజినల్ కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు.

## విద్యార్థినీలకు రక్షణ కల్పించలేని ఎస్ ఆర్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

**ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఏఐఎస్ఎఫ్**

**కర్నూలు ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగర శివారులో ఉన్న ఎస్ఆర్ కళాశాలలో విద్యార్థినుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఎస్ఎఫ్ఐ ఐద్వా ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు గా ఆర్ఐఓ గురువయ్య శెట్టికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ, అలివేలమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ ఎస్ఆర్ కళాశాలలో ఆదివారం రాత్రి ఒక విద్యార్థినికి చేతికి కత్తితో పొడిచి జుట్టు కత్తిరించి క్షుద్రపూజలు చేసి విద్యార్థిని ఫోటో పై నిన్ను చంపుతామని రాశారనీ అన్నారు. విద్యార్థి తనకు జరిగిన సంఘటనను యాజమాన్యం దృష్టికి తీసుకొని వస్తె విచారణ చేయకుండా నిర్లక్ష్యంగ మాట్లాడుతూ డబ్బులు ఇస్తాను వైద్యం చేయించుకో అంటూ మాట్లాడడం సరైనది కాదన్నారు. నిన్న సాయత్రం నుండి ఈ సంఘటనపై విచారణ చేస్తున్నా ఆర్ ఐ ఓ గారు పేరుకు మాత్రమే విచారణ కాని కళాశాల





యాజమాన్యానికి పూర్తి లొంగిపోయి. విచారణను నీరు కారుస్తున్నారు అని అన్నారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం బాధిత విద్యార్థి లేకుండా వారి తల్లిదండ్రులు లేకుండా కళాశాల ప్రిన్సిపాల్ లేకుండ ఎలా విచారణ చేస్తున్నారు అని విద్యార్థి,మహిళా సంఘంగా ప్రశ్నించారు. గతంలో కూడా ఎస్ఆర్ బాయ్స్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే ఇదే ఆర్ఐఓ విచారణ పేరుతో కాలయాపన చేశారు తప్ప ఆ కళాశాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇప్పటికైనా ఎస్ఆర్ కళాశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ ఆర్ఐఓ పదవికి మాయని మచ్చతేస్తున్నా గురవయ్య శెట్టిని తక్షణమే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ఎస్ఆర్ కళాశాల యాజమాన్యం పైన క్రిమినల్ కేసు బనాయించి , కళాశాలను వెంటనే సీజ్ చేయించి విద్యార్థులకు రక్షణ కల్పించాలి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్యామల సుజాత జయమ్మ ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ నగరం ఉపాధ్యక్షుడు నాయకులు పృథ్వి ఏఐఎస్ఎఫ్ నాయకులు శరత్ తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజల సమస్య చర్చ వేదిక





**పాణ్యం ::ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)** కల్లూరు అర్బన్ 29 వ వార్డ్ ఉద్యోగ నగర్ శారద స్కూల్ లో, ఏ.బీ.యన్ ఆంధ్రజ్యోతి వారి ఆధ్వర్యం నిర్వహి%శీ%చిన ప్రజల సమస్యల చర్చా వేదిక కార్యక్రమం లో భాగంగా వార్డ్ లో సంబంధించిన కాలని లలో ప్రజల నుండి సీసీ రోడ్లు,డ్రెయినేజీ తదితర సమస్యలపై చర్చా వేదిక కార్యక్రమం లో ఎమ్మెల్యే మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పాణ్య%శీ% ఎమ్మెల్యే శ గౌరు చరిత రెడ్డి కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి ,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే పార్వతమ్మ వార్డ్ నాయకులు యస్ కే శ్రీనివాసరావు,వీరేంద్ర కుమార్,ఆంధ్రజ్యోతి బ్యూరో కొండప్ప ,ఆంధ్రజ్యోతి యూనిట్ ఇంచార్జి లక్ష్మణ స్వామి ,వివిధ శాఖల అధికారులు, ఉమ్మడి కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసందర్శించి రికార్డు ,రిపోర్ట్స్ తనిఖీ చేసిన ఆరోగ్య శాఖ అధికారి

**కర్నూలు ప్రతినిధి జనవరి 28(రిపబ్లిన్ న్యూస్)** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి .శాంతికళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్లూరును సందర్శించి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ ను తనిఖీ చేశారు , జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి తక్కువగా ఉన్నదని 100% పూర్తి చేయాలని ఆదేశించారు మరియు ల్యాబ్ ను తనిఖీ చేశారు. తదుపరి MLHP లు మరియు ఆరోగ్య కార్యకర్తలకు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని ఆ వివరాలను సంబందిత రిజిస్టర్ పోర్టల్ నందు





నమోదు చేయాలని మరియు ఆరోగ్య కార్యక్రమాలపై ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా అమ్మాయిలకు 18 సంవత్సరాలు ,అబ్బాయిలకు 21 సంవత్సరాలు అయిన తరువాత మాత్రమే వివాహాలు జరుగునట్లు చూడాలని , మూడు సంవత్సరములు తాత్కాలికంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు వాడాలని తల్లికి అవసరమైన శరీర ఆకృతిని కలిగి ఉంటారని మరియు గర్భం దాల్చడానికి సిద్ధంగా ఉంటారని ఈ విషయాలపై ప్రజలను అవగాహన కల్పించాలని తెలియజేశారు.

## జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

కర్నూలు ప్రతినిధి జనవరి 28 రిపబ్లిక్ న్యూస్ జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా నిర్వహకులు పలు సేవ కార్యక్రమాలు చేశారు. జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ 2000 సంవత్సరంలో స్థాపించామని వ్యవస్థాపకులు పాస్టర్ జీ.రవికుమార్ తెలిపారు. కొత్త బస్టాండ్



వద్దనున్న డాన్ బాస్కో వీధి అనాధ బాలల వసతిగృహంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేట్ ఆడిట్ అధికారి ఎస్.ఎన్.నాగరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ చేసిన సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈసందర్భంగా వసతి గృహంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో జీ. రవికుమార్, జాషువా, సుధీర్ కుమార్, పాస్టర్ అనోక్,విజయ్ కుమార్, రాజేష్, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సువార్త స్వస్థత కూడికల వాల్ పోస్టర్ విడుదల

కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):యేసుక్రీస్తు ప్రత్యక్షత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కర్నూలు సమీప గ్రామాల్లో సువార్త స్వస్థత కూడికలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ రాజేష్ తెలిపారు. సువార్త స్వస్థత కూడికలకు సంబంధించిన గోడపత్రులను కోల్స్ కళాశాల ఆవరణలో పాస్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు సమీపంలోని బస్తిపాడు గ్రామంలో ఈనెల 28,29 తేదీల్లో, జి. సింగవరం గ్రామంలో 30,31 వ తేదీల్లో సువార్త స్వస్థత సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పెద్దపాడు సమీపంలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలోఫిబ్రవరి నెల 4,5 తేదీల్లో, పెద్దపాడు గ్రామంలో 6,7 తేదీల్లో సువార్త స్వస్థత కూడికలు నిర్వహిస్తున్నామని వీటిని విజయవంతం చేయాలని కోరారు. ఈకూడికలకు ఏసుక్రీస్తు ప్రత్యక్షత మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్. డి.టీ.క్రిష్టఫర్ వాక్యోపదేశం చేయనున్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్ రాజేష్, జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు రవికుమార్,వెంకటేష్, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

## రహదారి రోడ్డు భద్రత పై అవగాహన : ఆర్టీవో భరత్ చవాన్

కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నగరంలోని కేంద్రీయ విద్యాలయం స్కూల్లో జాతీయ రహదారి రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆర్టీవో భరత్ చవాన్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులు విద్యార్థినిలు, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు. స్కూల్ పిల్లల డ్రైవర్ల క్రమం తప్పకుండా ఆరోగ్యల తనిఖీలపై కలుగజేశారు. విద్యార్థులను ఇంటి నుండి పాఠశాలకు మరియు పాఠశాల నుండి నివాసానికి తీసుకెళ్లడానికి మరియు భద్రతను గూర్చి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజా నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బాబు కిషోర్ లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత





మాసోత్సవాలలో భాగంగా, విద్యార్థులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, ఎన్. గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డ్లు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు, స్కూల్ యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం పొందిన ఇంటి స్థలాలు తక్షణమే పేదలకు ఇవ్వాలి:సిపిఐ ధర్నా

కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు 11 గంటలకు ముజఫర్ నగర్ ఆటో స్టాండ్ నుండి సచివాలయం వరకు ర్యాలీ నిర్వహించిలి ముజఫర్ నగర్ సచివాలయం ముందు

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర నాయకులు కామ్రేడ్ బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించింది భారత కమ్యూనిస్టు పార్టీ (CPI)కర్నూల్ నగర సహాయ కార్యదర్శికామ్రేడ్ దంభోళం శ్రీనివాసరావు ,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి శ్రావనిరెడ్డి కర్నూలు నగరంలో కల్లూరు ఏరియా వార్డుల అయినటువంటి ముజఫర్ నగర్ లోని మాదిరాజు నగర్ బి ఆర్ రెడ్డి నగర్ నగర్ లో స్థలం లేని చాలామంది బాడిగ చెల్లిస్తూ జీవిస్తూ




ఉన్నారని , ఈ సందర్భంగారాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు కొరకు మూడు మూడు సెంట్లు నగరాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని ఆనాడు పేదలకు చెప్పి ఓట్లు వేయించుకోవడం జరిగినది దాంట్లో భాగంగానే ఈమధ్య భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోదశలవారీగా రెండు దఫాలు నవంబరు 8వ తారీకు నుండి 18 తారీకు దాకా ఒక దప జనవరి రెండో తేదీ నుండి పదో తేదీ దాకా రెండవ దప ఇళ్ల స్థలాల కోసం ఆందోళన చేయడం జరిగినది అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య జరిగిన క్యాబినెట్ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడుసెంట్లు ఇంటి స్థలం ఇస్తామని పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు పంపిస్తామని క్యాబినెట్ తీర్మానం చేయడం జరిగినది. తీర్మానాన్ని తక్షణమే అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని ఈ సందర మహిళలు అధిక సంఖ్యలో రాష్ట్ర ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించడం జరిగినదిఅనిముజఫర్ నగర్ మాదిరాజు నగర్ బి ఆర్ రెడ్డి నగర్ ఇక్కడ అంతా చాలా పేదవాళ్లు ఆటో భవన నిర్మాణ కార్మికులు హమాలీలు చిరు వ్యాపారస్తులు ఉన్నారని వీరందరినీ గుర్తించాలని వీరికి ఎటువంటి షరతులు లింకు పెట్టకుండా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బుధవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయంలో ఉచిత వైద్య శిబిరం

**కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ జిల్లా గ్రంథాలయంలో 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కర్నూలు వాహనదారులకు లారీ యూనియన్ అసోసియేషన్, మరియు ఆటో యూనియన్ అసోసియేషన్ డ్రైవర్కు, స్కూల్ బస్ డ్రైవర్లు కు మరియు ఇతర డ్రైవర్ల సోదరులకు తెలపడం, 29 న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం (మెగా హెల్త్ క్యాంప్) ను రవాణా శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ జిల్లా గ్రంథాలయంలో మైండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారిచే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది,



వాహనదారులు మరియు డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉప రవాణా కమిషనర్ ఎస్. శాంతకుమారి తెలియజేశారు.

## బొందిమడుగుల గ్రామంలో పశుఆరోగ్య శిబిరం ఏర్పాటు

**పశు ఆరోగ్య శిబిరంను ప్రారంభించిన అధికారులు,ప్రజా ప్రతినిధులు.**

**తుగ్గలి ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్)** తుగ్గలి మండలం పరిధిలోని బొందిమడుగుల గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు పత్తికొండ నియోజకవర్గపు శాసనసభ సభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ యండ చౌడప్ప,గ్రామ సర్పంచ్ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్




నేతృత్వంలో పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్,వారి మిత్ర బృందం మంగళవారం రోజున గ్రామంలోని రైతుల పశువులను పరిశీలించి పశువులకు ఆరోగ్య సంబంధమైన వైద్య సేవలు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సలహాదారులు సలీంద్ర ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గల ఆవులు, ఎద్దులు,గేదెలకు,గొర్రెలకు,మేకలు మొదలైన పశువులకు ఆరోగ్య సమస్యలకై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు వైద్య శిభిరాలను ఈనెల 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తుండడంతో బొందిమడుగుల గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం సంతోషమని ఆయన తెలియజేశారు.పశువుల అనారోగ్య సమస్యలకు వైద్యాధికారులు చికిత్సను అందిస్తారని ఆయన తెలియజేశారు. గ్రామంలోని సన్న జీవుల నట్టల నివారణకు మందులు టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పశు సంవర్ధక సహాయకులు దాదా కలెందర్ బాషా, రవితేజ,జెవివో ఆంజనేయులు,గోపాల మిత్ర పూలరంగడు,జయన్న,రాజ గోపాల్,వినయ్,గ్రామ ప్రజలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం - ఆడపిల్లలను చదివిద్దాం

కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "ఆడపిల్లలను రక్షిద్దాం – ఆడపిల్లలను చదివిద్దాం బేటి పడావో – బేటి బచావో , సరియైన వివాహ వయస్సు మరియు కిషోర భాలికల లో పోషకాహార ప్రాముఖ్యత అంశాల పై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది.

ఈ సందర్భంగా %DIO% డాక్టర్ %%. నాగప్రసాద్ బాబు మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సం, మరియు అబ్బాయిలకు 21 సం, తరువాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని లేనిచో మాతృ మరియు శిశు మరణాలు జరిగే అవకాసమున్నదని తెలిపారు. తదుపరి లింగ నిష్పత్తి నందు అసమతుల్యత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు , అంతేకాకుండా సమాజంలో స్త్రీ పురుషులు ఇరువురు సమానమే, స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షా ఉండకూడదు నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయం లోనూ తక్కువకాదని తెలిపారు. అందుకే



ఈనాడు అన్ని రంగాలలోను స్త్రీలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు.కాబట్టి ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతనిద్దాం, చదవనిద్దాం మరియు ఎదగనిద్దాం అని పిలుపునిచ్చారు.

%DEMO% శ్రీనివాసులు మాట్లాడుతూ కిషోర భాలికలలో పెరుగుదల త్వరితంగా ఉండునని కావున ఐరన్ మరియు క్యాల్సియం అదికంగా ఉన్న పాలు , ఆకుకూరలు , కూరగాయలు, గ్రుడ్డు మొదలైనవి విరివిగా తీసుకోవాలని , అంతేకాకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్ర వేసుకోవాలని



తెలిపారు.వైద్యాదికారి డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ కిషోర భాలికలు నెలసరి సమయంలో ప్రతి రోజు తప్పక స్నానం చేయాలని , శానిటరీ ప్యా డ్స్ రోజుకు కనీసం మూడు సార్లు మార్చుకోవాలని , ప్యా డ్స్ మార్చుకోనేముందు మరియు తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , ఒక వేల శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో లేని యెడల శుభ్రమైన మెత్తటి కాటన్ బట్ట వాడాలని తెలిపారు.

డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఆరోగ్య విద్యబోదకులు క్రిష్ణారెడ్డి , ఆరోగ్య కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా పోర్టు పోలియో జడ్జి మన్మధరావు చాంబర్లో మర్యాదపూర్వం కలిసిన అసోసియేషన్ న్యాయవాదులు

కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లా పోర్టు పోలియో జడ్జి మన్మధరావు చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు కర్నూలుకు హైకోర్టు బెంచి వెంటనే తరలించాలని వినతి పత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



అదనపు హైకోర్టు న్యాయమూర్తి నియమించబడిన ఏ . హరి హర నాథ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం హైకోర్టు న్యాయమూర్తి ఏ హరి హర నాథ శర్మను తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూలుబుకే శాలువాతో సత్కరించడం జరిగింది. మరియు



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెంచ్ స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కె. కపిలేశ్వరయ్య, సీనియర్ న్యాయవాదులు బి చంద్రుడు, కే ఓంకార్ ఏ రామ సుబ్బారెడ్డి, సి నాగేంద్రనాథ్ , బివి రమణారెడ్డి, వివి కృష్ణంరాజు, మురళీ మనోహర్, కే రంగనాథ్, దాశెట్టి శ్రీనివాసులు, మహిళ ప్రతినిధి సుమనారాణి, శివ సుదర్శనం, పి దస్తగిరి, ఏ. కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం లా సెక్రెటరీ జి ప్రతిభా దేవి, కర్నూల్ లో రాష్ట్ర హైకోర్టు బెంచ్ విషయములో త్వరితగతిగా ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని తెలిపారు.

## ఎండమావుల అభివృద్ధి కాదు

# నిజమైన అభివృద్ధి కావాలి

### సిపిఎం అరార్థ కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి

కర్నూల్లో ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎండమావులను చూపించి అదిగో అక్కడ నీళ్లు ఉన్నాయని ప్రజలకు నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడని గోదావరి జలాలను 80 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రాయలసీమను సత్సక్షా మనం చేస్తామని చెప్పడం ఎండమావుల్లాగానే ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఈరోజు స్థానిక కార్మిక కర్షక భవన్లో సిపిఎం పార్టీ విస్తృత సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంజిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడుతూ 80 వేల కోట్ల రూపాయలు ప్రజల కోసం ఖర్చుపెట్టి గోదావరి జనాలను భానుకు




చర్లకు తీసుకుని వచ్చి రాయలసీమను చేస్తామని చెప్పడానికి చూస్తే నోటి ద్వారా డైరెక్ట్ తినడానికి అవకాశం ఉన్న తల వెనక భాగము నుండి చెయ్యి తీసుకువెళ్లి తింటాను అనడాన్ని ప్రజలు మోసం చేయడమే అని ఆయన విమర్శించారు. పదివేల కోటి రూపాయలు ఖర్చు పెడితే రాయలసీమలో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తిగా అవడానికి అవకాశం ఉంటే దాని గురించి ఆలోచించకండి 80 వేల కోట్లు ఖర్చు పెడతాం అని చెప్పడాన్ని ఎవరికి మోసం చేయడానికి అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కొరకు పోయిందని దాని నుంచి బయటపడేయడానికే నేను శ్రమిస్తున్నానని అందుకోసమే సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఆలస్యం అవుతుందని దీనిని ప్రజలు గమనించాలని చెబుతున్న ముఖ్యమంత్రి ఎన్నికల ముందు వాగ్దానాలు చేసే సందర్భంలో ఈ విషయాలు తెలియవా అని ఆయన ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రజల పట్ల వెనుకబడిన ప్రాంతాల పట్ల కర్నూలు జిల్లా పట్ల ఏమాత్రం ఛత్రసిద్ధి ఉంటే రాయలసీమ ప్రాంతానికి విభజన హామీలు ఏ వాగ్దానాలు ఇస్తే ఆరోజు చేశారు వాటిని అమ్మ చేయడం కోసం ప్రయత్నం చేయాలని కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం కోసం పదివేల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేకపోతే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ మహా పోరాటాన్ని చేపడుతుందని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే వరకు ఉద్యమం ఆపమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, నిర్మల, నారాయణ, రామకృష్ణ, అంజిబాబు, ఆనంద్ బాబు రాముడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితురాలికి పరిహారం అందించిన మంత్రి టి.జి భరత్



కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధితులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పరిహారం అందజేశారు. కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన బోయ వెంకటలక్ష్మికి కర్నూలు నగరంలోని మంత్రి కార్యాలయంలో రూ.2 లక్షల చెక్కును అందజేశారు. టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ్‌తో కలిసి బాధితురాలికి చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనం చేయించాలని బాధితురాలు అడగ్గా.. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆమెకు తెలిపారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు 2022 నుండి పి.ఆర్.సి. అమలు చేయాలి

### ఎం.డి. అంజిబాబు, సిఐటియు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి,




**కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)** యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విద్యుత్ శాఖ కర్నూలు జిల్లా సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్, ఎం. ఉమాపతి కి కలసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎస్.ఇ. ఛాంబర్ నందు ఇవ్వడం జరిగిందనీ, సిఐటియు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎం.డి. అంజిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి, జే. నాగేశ్వరరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), ఎస్పీడీసీఎల్ కంపెనీ కమిటీ, ఉపాధ్యక్షులు, పి. నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు అందరికీ 2022 సంవత్సరం సంబంధించిన, పి. ఆర్. సి. అమలు చేసి పెండింగ్ లో ఉన్న ఏరియార్స్ తక్షణమే చెల్లించాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలి. 2018 సంవత్సరం నుండి నియమించిన కార్మికులందరికీ స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలి. ప్రతి కార్మికునికి అన్ లిమిటెడ్ హెల్త్ కార్డు ఇవ్వాలి. జిల్లా స్టోర్స్ నందు పని చేస్తున్న లోడింగ్, అన్ లోడింగ్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్.ఎస్.ఆర్, రేట్లు పెంచి అమలు చేయాలి. పీస్ రేట్ కార్మికులైన మీటర్ రీడర్స్, ఎస్. పి. ఎం. కార్మికులకు, బిల్ కలెక్టర్, లకు కనీస వేతనం అమలు చేయాలి. కాంటాక్ట్ కార్మికులను వారి వారి అర్హతను బట్టి రెగ్యులరేషన్ చేసి, ప్రమోషన్ ఇవ్వాలి. ఈలాంటి అనేక సమస్యలన్నీ పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చిందని వాటిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సి. చలపతి, సూర్యనారాయణ, మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నాయకుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### : జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు



**నందికొట్కూరు , జనవరి 28, రిపబ్లిక్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి పై దాడి చేయడం బాధాకరమని దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గోకారి, నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజులు డిమాండ్ చేశారు. మంగళవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గోకారి ,అర్బన్ నాయకులు విజయుడు ఆధ్వర్యంలో కురుమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా నందికొట్కూర్ మెట్టు రోడ్డు టర్నింగ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాగలూటి గోకారి ,చింతకుంట వెంకటేష్ లు మాట్లాడుతూ సోమవారం నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగాల నాగరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి పై దాడి చేసిన వెంకటస్వామి శేషన్న విక్రాంత్ వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేసారు. బిసిల అభ్యున్నతికి కృషి చేస్తున్న బిసి నాయకుడి పై బిసి లే దాడి చెయ్యడం సిగ్గు చేటని అన్నారు. ఏదైనా సమస్య ఉంటె చట్టం ద్వారా లేదా పెద్దమనుసులతో పరిష్కరించు కోవాలి కానీ ఇలా సభ్యసమాజం తలదించుకునేలా పట్టణం లోని ప్రధాన ప్రదేశాల గుండా రౌడీలలా దాడి చేసుకుంటూ వెళ్లడం సాబుకాదని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం లో దశాబ్ద కాలం నుండి పని చేస్తున్న నాయకుడి పై పదే పదే దాడి చెయ్యడం వెనక కుట్రకోణం దాగుందని అనుమానాలు వ్యక్తమౌతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల అధ్యక్షులు బలరాముడు,బిసి సంఘం నాయకులు ధను,శ్రీనివాసులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు

### పవన్‌కల్యాణ్ ఉండగా లోకేశ్ ఏలా

# ఇస్తారు డిప్యూటీ సీఎం పదవి

### టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

అమరావతి **జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్):** నారా లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని టీడీపీ కార్యకర్తలు చేస్తున్న డిమాండ్‌పై టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని డిమాండ్ చేయడం సరికాదని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో బుచ్చయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు లోకేశ్‌కు డిప్యూటీ సీఎం ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కోసం లోకేశ్ ఎంతగానో కష్టపడ్డారని.. అందుకు సముచిత స్థానం ఇచ్చారని తెలిపారు. గత ప్రభుత్వంలో పెట్టుబడిదారులు పారిపోయారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. కూటమిపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. విశాఖ, రాయలసీమ కేంద్రాలుగా పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో ఏపీ, తెలంగాణ ముందుకు వెళ్తున్నాయని అన్నరు. ఉమ్మడి ఆస్తుల విషయంలో ఇంకా క్లారిటీ రావాల్సి ఉందని చెప్పారు. మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిపై గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖ కేంద్రంగా విజయసాయిరెడ్డి దోపిడీ చేశారని మండిపడ్డారు. వేల ఎకరాలు, లక్షల కోట్లు దోచుకున్న వ్యక్తి విజయసాయి రెడ్డి అని అన్నారు. ఏ2గా ఉన్న విజయసాయి కేసుల నుంచి తప్పించుకోవడానికే రాజీనామా చేశారని మండిపడ్డారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎవరికైనా సరే శిక్ష తప్పదని హెచ్చరించారు. అధికారం పోయిన తర్వాత పార్టీలో చేరిపోదామనుకుంటే.. చేర్చుకోవడం సరైనది కాదని అన్నారు. విజయసాయిని బీజేపీ చేర్చుకుంటుందని అనుకోవడం లేదని తెలిపారు. వైసీపీ రాబోయే రోజుల్లో కనుమరుగవుతుందని అభిప్రాయపడ్డారు. తొందరలోనే వైసీపీలో అందరూ సర్దుకుంటారని అన్నారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, మార్చి 01వ తేది నుండి 20వ తేది ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు ప్రతినిధి జనవరి,28 (రిపబ్లిక్ న్యూస్) ఫిబ్రవరి 10వ తేది వరకు 20వ తేది వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు, మార్చి 1వ తేది నుండి 20వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్, పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 10వ తేది నుండి 20వ తేది వరకు జరగనున్నాయని, 91 పరీక్షా కేంద్రాల్లో 15194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు..ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1వ తేది నుండి మార్చి 20వ తేది వరకు 69 సెంటర్ల లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22227) మంది విద్యార్థులు హాజరు అవుతున్నారన్నారు..ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రశ్నా పత్రాల భద్రతకు ఆర్మ్డ్ గార్డ్స్ ఏర్పాటు తో పాటు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్స్ నియామకం చేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే వరకు పోలీసు ఎస్కార్ట్ ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఎగ్జామినేషన్ హాల్ లో త్రాగు నీరు ఏర్పాటు చేయాలన్నారు.. పరీక్ష కేంద్రాల్లో సరిపడా లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాల వద్ద పరిశుభ్రత ఉండేలా మున్సిపల్ కమీషనర్, డిపిఓ చర్యలు తీసుకోవాలన్నారు..ఫస్ట్ ఎయిడ్ కిట్స్, అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని డీఎంఎచ్ వో ను ఆదేశించారు..పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు. 8 పరీక్ష కేంద్రాల వద్ద బస్సు సౌకర్యం అవసరం ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ బికె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, డిఎస్పీ బాబుప్రసాద్, ఆర్ఐఓ గురవయ్య శెట్టి, డివిఓ పరమేశ్వర్ రెడ్డి, పరీక్షల స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, ఎస్ఎస్ఎ పిఓ శ్రీనివాసులు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, ఎస్-ఎస్ఈ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రభుషణం విద్యుత్, వైద్య, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధం కండి...: పి. యస్.రాధాక్రిష్ణ,

### ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివలక్ష్మి



కర్నూలు ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్) సి.ఐ.టి.యు జి ల్లా అధ్యక్షులు పి.ఎస్.రాధాక్రి ష్ణ, ఆశ యూనియన్ జిల్లా కా ర్యదర్శి శివలక్ష్మి,నాయకులు రమీజాబి.. తదితరులు డి. ఎం.హెచ్.ఒ. కలిసి విన తిపత్రం సమర్పించారు.జనవరి 20 తేదీనుండి 14 రోజులు పాటు జాతీయ కుష్టి వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించాలని తమరు ఆదేశాలు జారీ చేశా రు.గతంలో ఈ కార్యక్రమం చే సిన ఆశాలకు పారితోషకం ఇచ్చేవారు.ఆశాలకు మన రా ష్ట్రంలో వేతనాలు ఇవ్వటంతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కు కేంద్రంలో పారితోషికం ఇచ్చి నా రాష్ట్రంలో ఇవ్వటంలేదు. %NLEP% సర్వే ప్రతీ సంవత్సరం రెండు విడతలుగా జరుగుతుం ది. సెంట్రల్ గవర్నమెంట్ 202 2 లో ఈసర్వేకు బడ్జెట్ కేటా యించి సర్వేకి మగ వాలంటీర్ కు 14 రోజులు కు,500/- రూపాయిలు మీటింగ్ కి అటెండ్ అయినందుకు ఆశా వర్కర్ కి 50/-రూ మగవాలంటీర్ కి 50/- చొప్పున కేటాయించారు. ఇప్పుడు చేస్తున్న సర్వేతో నాలుగుసార్లు సర్వే చేసిన ప్పటికీ, బడ్జెట్ వున్నా ఇవ్వని పరిస్థితి ఉన్నది.ప్రతి సంవత్స రం బడ్జెట్ రాలేదు అని సాకు లు చెప్పి సర్వేలు పూర్తి చేయి స్తున్నారు తక్షణమే గత సర్వే లకు సంబందించిన పారితోష కాలు చెల్లించాలి ఇప్పుడు చేస్తున్న సర్వే కు మార్చి లోగా చెల్లించాలి సర్వేకు సంబం ధించిన మెటీరియల్ ట్యాలీషీ ట్స్,మార్కర్స్, చాక్ పీస్ లను కూడా అరకోర గా ఇచ్చి పని చేయిస్తున్నారు. ప్రస్తుతం టీమ్ లేకపోవటం,మార్కింగ్, ట్యాలీ షీట్,ఆడవారికీ మచ్చ లుచూ డటం తో పాటు,మేల్ వాలంటీ ర్లు దొరకని పరిస్థితుల్లో,తమ కుటుంబ సభ్యులలో ఉన్న మ గవారిని, తమ సొంత బిడ్డలని పెట్టుకుని ఆశ వర్కర్లు సర్వే చే స్తున్నారు. ఇన్ని ఇబ్బందులు పడుతూ మేల్ వాలంటీర్ని పె ట్టుకుని ఆశ వర్కులు సర్వేచే స్తున్నప్పటికీ, వారికి ఇవ్వా ల్సినటువంటి పారితోషకాలు పెండింగ్లో ఉండటంతో,ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులు ప డుతున్నారు.కావున పెండిం గ్లో ఉన్న మేల్ వాలంటీర్ల పారితో షకాలు వెంటనే చెల్లించాలని కోరుతున్నాము.అలాగే %NCD% సర్వే, రోజువారి వర్క్,ఈ-ఆశా ఆన్లైన్ వర్క్ లు ఏక కాలంలో అనేక రకాల పనులు ఆశా వర్కర్ చేయటం సాధ్యం కా దు.దీనివలన సమగ్ర సమా చారం సేకరించలేరు.కావున %NLEP% సర్వే పూర్తి అయ్యేవ రకు, %NCD% సర్వే వాయిదా వేయాలి అని కోరుచున్నాము.

# పాములపాడు హాస్మి మసీదులో జోహార్ నమాజ్ చదివిన

### ఏపీ శాసనమండలి మాజీ చైర్మన్ , ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ. మహమ్మద్ షరీఫ్,

### ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ లు



పాములపాడు జనవరి-28 (రిపబ్లిక్ న్యూస్):- ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ ,ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారులు ఎం.ఏ.మహమ్మద్ షరీఫ్, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ల ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా వారు పాములపాడులోని, కేజీ.రోడ్డు ప్రక్కన ఉన్న, హస్మి మసీదులో జోహార్ నమాజ్ తన బృందంతో కలిసి చేయడం జరిగింది. నమాజ్ తర్వాత హాస్మి మసీద్ ఇమామ్- మౌలానా షేక్.ఆరిఫ్ భాష, మౌజాన్ షేక్.ముస్తఫా లతో కలిసి మొహమ్మద్ షరీఫ్, ముస్తాక్ అహ్మద్ లు ఇక్కడి జ్ఞాపకాల కోసం ఫోటోలు దిగడం జరిగింది. అనంతరం సీనియర్ జర్నలిస్టు %ఆ% సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షర్ఫుద్దీన్ అలి వారిద్దరిని మర్యాదపూర్వకంగా కలిసి, వైసిపి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా బెదరక, అదరక మండలి చైర్మన్ గా మీరు సిన్సియారిటీగా పనిచేయడం అనేది చాలా గొప్ప విషయమని మహమ్మద్ షరీఫ్ ని కొరియాడరు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో పోలీసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా ప్రజల కోసం ఉద్యమాలు చేసిన మౌలానా ముస్తాక్ అహ్మద్ గొప్ప వ్యక్తి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి, ఎన్ని ఇబ్బందుల పడిన సరే ధైర్యంగా నిలబడిన వీరిద్దరి గొప్ప కృషికి నేను సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం.ఏ.షరీఫ్, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని భౌతిక దాడులు చేసిన తట్టుకొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి పార్టీని గెలిపించారన్నారు. అనంతరం ఇమాముల, మౌజన్ ల సమస్యల పరిష్కరిస్తామని , అలాగే మైనార్టీ సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. ఓర్వకల్లుకు పోతూ దారిలో పాములపాడు మండలంలోని, కృష్ణారావుపేట గ్రామ ముస్లిం స్మశాన వాటిక నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి లో పోతున్నదని మాకు ప్రత్యామ్నాయంగా వేరేచోట ప్రభుత్వం భూమి ఇవ్వాలని ముస్లిం సోదరుల కోరిక మేరకు ఎం.ఏ.షరీఫ్, మౌలాన ముస్తాక్ అహ్మద్ లు ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. మీకు ప్రభుత్వం నుండి న్యాయం జరిగే విధంగా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాములపాడు, కృష్ణారావుపేట గ్రామాల ముస్లిం మైనార్టీ సోదరులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సదరన్ క్యాంపులో

# మానసిక వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ




నంద్యాలజనవరి 28 (రిపబ్లిక్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్వో ఆదేశాల మేరకు ఈరోజు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ క్యాంపు సందర్భంగా మానసిక వికలాంగులకు మరియు కంటి పరీక్షలకు వచ్చినటువంటి వారికి నంద్యాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగినది. డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి డాక్టర్ కాంతారావు నాయక్ హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారని నంద్యాల జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రొక్కం నాగేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యాకూబ్, గౌరవ సలహాదారులు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు బాలుడు, సోహెల్, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు మధు, ఉబేదుల్లా, నయూమ్, అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

# విద్యార్థుల గొంతు నొక్కిన ఇంటర్మీడియట్ కమిషనర్ కృతిక శుక్లా ను తొలగించాలి

## డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మహేంద్ర నాయుడు.



కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) విద్యాశాఖ మంత్రి లోకేష్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను కాపాడాలని కర్నూలు నగరం బిర్లా కాంపౌండ్ నందు డా బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మహేంద్ర నాయుడు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ, సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024 సంవత్సరం ఎన్నికల కోడ్ నేపథ్యంలో 302 జీవో ఇంటిగ్రేట్ సీనియారిటీ ప్రకారం జరగాల్సినటువంటి ప్రిన్సిపల్ ప్రమోషన్ల అందుకు విరుద్ధంగా రాజకీయ అండదండలతో నోటిఫికేషన్ ఇచ్చి ఇష్ట రాజ్యంగా చేయడం జరిగింది . అలాగే ఇంటర్మీడియట్ విద్య వ్యవస్థలో గడిచిన సంవత్సరాల క్రితం జీవో నెంబర్ 302 వర్తింప చేస్తూ ఇంటిగ్రేట్ సీనియారిటీని గౌరవిస్తూ జూనియర్ కాలేజ్ లెక్చర్స్ కు ప్రిన్సిపల్సుగా ప్రమోషన్లు వరించేవి కానీ నేడు ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ గఉన్న కృత్తికా శుక్లా ఇచ్చుకో పుచ్చుకో అనే చందంగా ఎటువంటి నియమ నిబంధనలు కానీ ఎటువంటి సీనియారిటీని కానీ పాటించకుండా 302 వర్తింప చేయకుండా మరికొన్ని ప్రమోషన్లు చేపట్టడం జరిగింది. ఆమె ఆధ్వర్యంలో చేపట్టినటువంటి జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ 50 శాతం వరకు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి పరీక్షలకు సిద్ధం చేస్తుంటే అవేమీ పట్టించుకోకుండా ఆమె ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ఈమెకు అత్యవసరం అయినట్లుగా ప్రమోషన్ ఇచ్చి విద్యార్థులకు గొంతు నొక్కి ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి కుట్ర పన్నారు. గత సంవత్సరాలుగా జరుగుతున్న ప్రక్రియ అకాడమిక్ ముందుగానే అకాడమిక్ నెలలో కానీ ప్రమోషన్లు జరిగితే ఈమె మాత్రం వాటిని కనీసం లెక్కచేయకుండా ప్రిన్సిపల్ ప్రమోషన్ చేపట్టారు. విద్యార్థులకు 50 శాతం పాఠ్యాంశాలు బోధించినటువంటి లెక్చరర్స్ ప్రమోషన్ గా ప్రిన్సిపల్ గా వెళ్లిపోవడం వల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు అర్థం కాక తీవ్రమైనటువంటి నష్టం జరిగేటటువంటి పరిస్థితి ఉంది కావున ఇంటిగ్రేట్ సీనియార్టీ ప్రకారం గతంలో జరిగిన విధంగా సక్రమమైనటువంటి పద్ధతిలో నిజాయితీగా ప్రిన్సిపల్స్ ప్రమోషన్స్ చేపట్టాలి. హడావిడిగా చేపట్టినటువంటి ప్రిన్సిపల్ ప్రమోషన్లు మరియు గతంలో చేపటువంటి అక్రమ మరియు డబ్బులు తో ప్రిన్సిపల్ ప్రమోషన్లు కొన్నా అన్నిటిని కూడా రద్దుచేసి అందరికీ సమన్యాయంగా ఈ ప్రమోషన్లు నిర్వహించాలని విద్యా శాఖ మంత్రి లోకేష్ గారిని డిమాండ్ చేయడం జరిగింది. గతంలో ఏవైతే నియమ నిబంధనలకి విరుద్ధంగ చేపట్టినటువంటి ప్రమోషన్ల విషయంలో పాలుపంచుకున్నటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో కలిసొచ్చే విద్యార్థి సంఘాలను కలుపుకొని విద్యాశాఖ మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు కిరణ్, ప్రసన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిషి పాలెం గ్రామంలో దోమల నివారణ కోసం పాగింగ్



బండి ఆత్మకూర్, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్) మండలంలోని జిసి పాలెం గ్రామంలో రెండు నెలలుగా దోమలు విపరీతంగా గ్రామంలో అభివృద్ధి చెంది గ్రామంలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నడం జరిగిందని ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ కంచర్ల శోభారాణి ఉపసర్పంచ్ కంచర్ల చిన్న లింగారెడ్డి వెంటనే దోమల నివారణ కోసం మంగళవారం పాగింగ్ చేయించడం జరిగింది ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రబీ సీజన్లో పొలాలలో వరి పంటలు సాగు చేయడం ద్వారా దోమల బెడద ఎక్కువగా ఉందని ఈ దోమల నివారణ కోసం పాగించేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా గ్రామంలోని ప్రజలు తమ పాడిపశువులను కాపాడుకోవాలని ప్రజలు కూడా దోమతెరలు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు గ్రామంలో శానిటేషన్ బ్లీచింగ్ నిరంతరం జరిగే ప్రక్రియని గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు

# దొంగ నోట్లు చలామణి కేసులో నలుగురికి యేడేళ్ల జైలు శిక్ష రూ 8000 జరిమానా

**బండి ఆత్మకూరు, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్) :** – దొంగ నోట్ల చలామణి కేసులో మండల కేంద్రం బండి ఆత్మకూరుకు నలుగురు యువకులకు యేడేళ్ల జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపుల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధా రాణి తీర్పు వేలువరించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండి ఆత్మకూరు చెందిన షేక్ రషీద్, సి.సుధాకర్, బియ్య గారి కరీం, కె.వెంకటేశ్వర్లు అనే నలుగురికి నేరం రుజువు కావడంతో ముద్దాయిలకు దొంగ నోట్ల చలామణి కేసులో ఏడు సంవత్సరంల జైలు శిక్ష, రూ 8000/రూపాయల జరిమానా విధించినట్లు చెప్పారు. 2017లో ఆరుగురు ముద్దాయిలు కలిసి దొంగ నోట్లు ముద్రించి చాలామందికి చలామణి చేసేవారన్నారు. ఈ క్రమంలో నంద్యాలలోని ఒక హెూటల్లో అధికంగా ఖర్చు చేసి టిప్పుగా అధిక డబ్బులు ఇవ్వడం గమనించిన హెూటల్ యజమాని పోలీసులకు సమాచారం అందించారన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని అండర్ సెక్షన్ 420,



శిక్ష పడిన నలుగురిని సబ్ జైలుకు తరలిస్తున్న పోలీసులు

489 ఏ, 489 బి ,489 సి, 489 డి, 489 ఈ, సెక్షన్లతో పాటు రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్ కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కేసులో ఆరుగురు ముద్దాయిలు ఉండగా విచారణ సమయంలోనే ఇద్దరు మరణించడం జరిగిందనీ తెలిపారు. సుదీర్ఘంగా విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి రాధా రాణి తీర్పు వేలువరించినట్లు ఎస్సై తెలిపారు. దీంతో నలుగురినీ అదుపులోకి తీసుకొని నంద్యాల సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

### రోదిస్తున్న కుటుంబ సభ్యులు

మండల కేంద్రం బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన నలుగురు ముద్దాయిలకు జైలు శిక్ష పడిందని తెలియగానే వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు మావి. అలాంటి సమయంలో కుటుంబ సభ్యులను పోషించేందుకు చిన్న చిన్న వ్యాపారాలు, కూలి పనులు చేసుకుని మా జీవనం సాగించే వారమన్నారు. అయితే మా కుటుంబాలకు అండగా ఉన్న మా వారికి జైలు శిక్ష పడి కారాగారంలో ఉంటే మా యోగక్షేమాలు చూసేది ఎవరని? వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. జీవనం దుర్భరంగా ఉంటుందని కుటుంబ సభ్యులు వాపోయారు.

# మహానందిలో మద్యం బాబుల వికృత చేష్టలు



మహానంది, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్): మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు పెద్ద కోనేరులో స్నానం చేస్తుండగా మద్యం బాబులు మహిళల ఫోటోలు తీయడం మంగళవారం వివాదాస్పదం అయింది. మహానందీశ్వర స్వామి దర్శనార్థం హైదరాబాద్ నగరానికి చెందిన విజయ్, ఆయన కుటుంబ సభ్యులు మహానందికి వచ్చారు. వారు కోనేరులో స్నానాలు ఆచరిస్తుండగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి ఆలయంలోకి రావడంతో పాటు ఆయన ఫోనులో కోనేరులో స్నానం చేస్తున్న మహిళల ఫోటోలు తీయడంతో బాధిత భక్తులు వారిని నిలదీశారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మహిళల ఫోటోలు తీసిన కర్ణాటక వ్యక్తికి చెందిన సెల్ ఫోన్ పోలీసులకు అప్పగించారు. ఇదిలా ఉండగా ఇటీవల మహానంది ఆలయంలోకి మద్యం సేవించిన వ్యక్తులు తరచూ ప్రవేశిస్తుండడంతో గొడవలు చోటుచేసుకుంటున్నాయి. దేవస్థానం అధికారులు తగిన చర్యలు తీసుకుని మద్యం సేవించిన వారు ఆలయంలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కర్నూలు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీని ఉన్నత ప్రమాణాలతో నిర్మాణం చేస్తాం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు (మైనార్టీ అఫైర్స్) మాహమ్మద్ అహమ్మద్ షరీఫ్






కర్నూలు, ప్రతినిధి జనవరి 28: (రిపబ్లిక్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ అఫైర్స్ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ భవనమును సందర్శించి కర్నూలు ఉర్దూ యూనివర్సిటీని ఉన్నత ప్రమాణాలతో నిర్మాణం చేస్తామని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. మంగళవారం సాయంకాలం రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ అఫైర్స్ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ భవనమును సందర్శించారు. ఈ సందర్భంగా సలహాదారులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో యూనివర్సిటీకి ఓర్వకల్లు లో144 ఎకరాల స్థలము కేటాయించి నిర్మాణాల నిమిత్తం విధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. 30% పనులు జరిగినవి కానీ గత ఐదు సంవత్సరాల్లో నిధులు విడుదల చేయకపోవడం వల్ల పనులు ఆగిపోయాయన్నారు..ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు యూనివర్సిటీని ఒక మంచి సంకల్పంతో ప్రారంభించారని, గత ప్రభుత్వం యూనివర్సిటీ అభివృద్ధికి నోచుకోకుండా చేసిందని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ యూనివర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి సొంత భవనంలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకునే విధంగా మా కృషి ఉంటుందని తెలియజేశారు. విద్యారంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మరియు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి వారి నుండి సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు షరీఫ్ యూనివర్సిటీ నందు ఎదుర్కొంటున్న సమస్యలు... లైబ్రరీ నందు విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు ఇంకా అవసరం ఉందని, క్యాంటీన్ ఇంకా బాగా ఉండే విధంగా చర్యలు, పూర్తిస్థాయి హాస్టల్ వసతులు, సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్స్ ఇంకా అవసరం ఉందని మొదలగు సమస్యలు తెలియజేశారు. విద్యార్థుల సమస్యలకు వైస్ ఛాన్సర్ షావలి ఖాన్ సమాధానమిస్తూ... ఈ ప్రైవేటు బాడుగ భవనం లో విద్యార్థుల కొరకు ఏడు గదుల ను హాస్టల్ వసతి గా ఏర్పాటు చేశామని, ఒక గదిని క్యాంటీన్ గా మార్చామని, దాతల సహాయంతో లైబ్రరీ కి అవసరమైనవి ఏర్పాటు చేశామని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది కి చాలా తక్కువ వేతనాలు తీసుకునే వారికి దాదాపు రెండింతలు వేతనాలు వచ్చేలాగా ప్రస్తుత ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి సహాయంతో చేయించగలిగామని తెలిపారు. ఇప్పుడు ఉన్న సిబ్బందిని శాశ్వత సిబ్బందిగా చేయటానికి ప్రభుత్వము చర్యలు మరియు యూనివర్సిటీ అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వైస్ ఛాన్సర్ షావలి ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప తెలియజేశారు. పాణ్యం శాసన సభ్యులు గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరంలో ముస్లిం మైనారిటీ జనాభా ఎక్కువ గా ఉన్నందున ఇక్కడ డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కర్నూలుకు వచ్చిన ప్రభుత్వ సలహాదారుడు (మైనార్టీ అఫైర్స్) మహమ్మద్ అహమ్మద్ షరీఫ్ గారికి యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఫ్యాకల్టీ గురించి, స్టడీ మెటీరియల్, లైబ్రరీ, హాస్టల్, యూనివర్సిటీలోని క్యాంటీన్ గురించి ఉన్న సమస్యలను తెలియజేశారని అన్నారు. 2016 మే నెల యూనివర్సిటీకి గౌరవ ముఖ్యమంత్రిలు నారా చంద్రబాబునాయుడు గారు రూ 18 కోట్లు మంజూరు చేశారని అందులో ఒక కోటి రూపాయలు మాత్రమే ఖర్చు చేయడం జరిగిందని అనంతరం వచ్చిన ప్రభుత్వం ఈ యూనివర్సిటీ కి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఐదు సంవత్సరాలలోనే యూనివర్సిటీని ముఖ్యమంత్రి గారి సహాయ సహకారాలతో అన్ని విధాలా పూర్తి చేయడం జరుగుతుందని శాసనసభ్యులు తెలియజేశారు. మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫా మౌలానా అహమ్మద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రచారానికి మాత్రమే ఉర్దూ యూనివర్సిటీని వాడుకున్నదని, ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వము అన్ని చర్యలు





తీసుకొని ఉన్నతమైన ఉర్దూ యూనివర్సిటీని తయారు చేసే లాగా షరీఫ్ మరియు స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తఫా మౌలానా అహ్మద్, యూనివర్సిటీ విసి షావలి ఖాన్, రిజిస్ట్రార్ లోకనాథ్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి శబిహ పర్వీన్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, ఏపీఎస్పీ డిఎస్పి మహబూబ్ బాషా,కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# పాత్ర కోసం ఏదైనా చేస్తావా.?

## చేదు అనుభవం గురించి నోరువిప్పిన నటి



క్యాస్టింగ్ కౌచ్ పై మరో హీరోయిన్ గళం విప్పింది. దక్షిణాది సినిమా పరిశ్రమలో ఒక డైరెక్టర్ తనను కమిట్మెంట్ అడిగాడంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. అమిర్ ఖాన్ బ్లాక్ బస్టర్ మూవీ 'దంగల్'లో అమిర్ కూతురి పాత్రలో నటించిన ఫాతిమా సనా షేక్ ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కాస్టింగ్ కౌచ్ అనుభవం గురించి మాట్లాడింది 'దంగల్' చిత్రంలో నటించి ఓవర్ నైట్ క్రేజ్ తెచ్చుకుంది నటి ఫాతిమా సనా షేక్. అయితే చాలామందికి తెలియని ఈ విషయం ఏమిటంటే ఈ అందాల తార ఒక తెలుగు సినిమాలోనూ నటించింది. ' సౌత్ ఇండియన్ సినిమాల్లో నటిస్తే బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వస్తాయి. అదే కారణంతో కొన్ని సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నాను. కానీ అక్కడ నాకు చేదు అనుభవం ఎదురైంది. హైదరాబాద్‌లో సినిమా ఆడిషన్ ఉంటుందని, ప్రొఫైల్ పంపమని నా స్నేహితుడు చెప్పాడు. అలాగని నా ఫోటోలు పంపితే.. నాకు ఫోన్ చేసిన వ్యక్తి 'ఈ పాత్ర కోసం ఏం చేయడానికైనా సిద్ధమేనా?' అని అడిగాడు. అతని ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, అర్థం కానట్టు, 'ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డాను. పాత్రకు కావాల్సినంత పని చేస్తాను' అని అన్నాను. కానీ అతను పదేపదే అడుగుతూనే ఉన్నాడు 'ఏదైనా చేయడానికి మీరు సిద్ధంగా ఉన్నారా'? నేను కూడా అతని ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోలేని విధంగా సమాధానమిస్తున్నాను. కానీ చివరికి అతను చిరాకుపడి ఫోన్ కట్ చేసాడు' అని ఫాతిమా తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంది. హైదరాబాద్‌లో ఓ నిర్మాతను కలిసిన సమయంలో ' ఇక్కడ నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడుతారు. మీకు తెలుసా.. ఇక్కడ మీరు కొందరిని కలవాల్సి ఉంటుంది అనేవాళ్లు. ఆ విషయం నేరుగా చెప్పేవాళ్లు కాదు. ఎలా చెప్పినా వారి ఉద్దేశమైతే అదే అని తెలిసిపోయేది' అని ఫాతిమా తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ నటి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# పవన్ కళ్యాణ్ పాట సీక్రెట్ కి ముహూర్తం!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పీరియాడిక్ చిత్రం %-%హరి హరవీరమల్లు%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. పవన్ కెరీర్ లో తొలి పాన్ ఇండియా చిత్రమిది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే సినిమాలో పవన్ ఆలపించిన %-%మాట వినాలి%-% పాట రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. మెలోడీ సాంగ్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈపాటను పవన్ కేవలం తెలుగులోనే కాదు మిగతా అన్ని భాషల్లోనూ ఆయనే ఆలపించారు. మొత్తం ఐదు భాషల్లో పాడి శ్రోతల్ని సర్ ప్రైజ్ చేసారు. అన్ని భాషల అభిమానులకు పవన్ వాయిస్ కనెక్ట్ అయింది. అయితే ఈ పాటకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు? అసలేం జరిగింది? పవన్ పాడటానికి గల కారణాలు ఏంటి? అన్నది రివీల్ చేయడానికి మేకర్స్ డేట్ ఫిక్స్ చేశారు. జనవరి 29న మధ్యాహ్నం 2 గంటల 10 నిమిషాలకి ఆ సాంగ్ రికార్డింగ్ మేకింగ్ వీడియో లాంచ్ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అభిమానులు ఆ సమయం ఎప్పుడొస్తుందా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి మేకింగ్ వీడియోలో ఉన్న సీక్రెట్ ఏంటో తెలియాలి. దీన్ని బట్టి ఈ సినిమా ప్రచారం పనులు చిన్నగా మొద లైనట్లు కనిపిస్తుంది. మొన్న పాట పాడటం.. ఆ తర్వాత ఔరంగజేబు పాత్ర పోషిస్తోన్న బాబి డియోల్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడం తెలిసిందే. వీటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకింగ్ వీడియో కూడా రిలీజ్ చేయడం విశేషం. మార్చి 28న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అంటే సినిమా రిలీజ్ కి ఇంకా రెండు నెలలు సమయం ఉన్నట్లు. ఈ సమయాన్ని ప్రచారానికి వినియోగించుకుంటున్నారు. షూటింగ్ ముగింపు దశలో ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి ఇద్దరు దర్శకులు పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. ఒకరు క్రిష్ కాగా, మరొకరు జ్యోతి కృష్ణ. అయితే ఇద్దరు వేర్వేరుగా పని చేస్తున్నారు. ప్రాజెక్ట్ నుంచి క్రిష్ ఎగ్జిట్ అయి తర్వాత జ్యోతికృష్ణ వచ్చాడు.

# అఖండ-2 నుంచి ప్రగ్యా జైస్వాల్ అవుట్

ఇక మ్యాటర్ ఏంటంటే.. ఈ సినిమా నుంచి ప్రగ్యా జైస్వాల్ తప్పుకుంది. ఆమె స్థానంలోకి సంయుక్త మీనన్ వచ్చింది. ఈ మధ్యే బాలయ్యతో కలిసి ఓ గోల్డ్ యాడ్ చేసింది సంయుక్త. అలాగే ఆయనతో కలిసి ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు కూడా వచ్చింది. బహుశా ఆ పరిచయంతోనే అఖండ 2 హీరోయిన్ రేసులో సంయుక్త ముందుంది. అయితే సంయుక్త రావడం వరకు ఓకే కానీ బాలయ్యతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ప్రగ్యా జైస్వాల్ ఈ సినిమా నుంచి తప్పుకోవడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటికే అఖండతో పాటు మొన్నొచ్చిన డాకు మహారాజ్‌లోనూ ప్రగ్యా నటించింది. బాలయ్యతో ఈమెది బ్లాక్‌బస్టర్ జోడీ కూడా. ఇంత రిలేషన్ ఉన్నా ఎందుకు సినిమా నుంచి తప్పుకుంది అనేది అర్థం కాని విషయం చాలా మందికి. అసలు ఈమె తప్పుకుందా లేదంటే తప్పించారా అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే తనకు తానుగా అఖండ 2 నుంచి ప్రగ్య బయటికి వచ్చిందని తెలుస్తుంది.



# నాగచైతన్య 'తండేల్' ట్రైలర్

నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు . ఫిబ్రవరి 7న ఈ చిత్రం విడుదల కానుంది. కాగా ఈ నేపథ్యంలో, ట్రైలర్‌ను ఈరోజు వైజాగ్‌లో విడుదల చేశారు మేకర్స్.

ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. ముఖ్యంగా నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. ఇద్దరి పెయిర్ బాగుంది. ఇద్దరి ప్రేమికుల మధ్య ఉండే సంభాషణలు కూడా ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. హీరో, హీరోయిన్ ప్రేమించుకోవడం, రాజు 'తండేల్' గా మారడం, మత్స్యకారుడుగా సముద్రంలోకి వెళ్లిన రాజును సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం బంధించడం... ఆ తరువాత రాజు అక్కడి నుండి ఎలా తప్పించుకున్నాడు.. నాగచైతన్య, సాయి పల్లవిలు మళ్లీ కలుసుకున్నారా? ఇలా ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్ ఉంది.

అయితే ట్రైలర్‌లో చూపించిన ఈ కథ కాకుండా సినిమాలో మరిన్ని ట్విస్ట్‌లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. అయితే కథ మొత్తం ట్రైలర్‌లో చెప్పేయడం ఈ మధ్య సినిమాల్లో సర్వ సాధారణమైంది. అయితే కొన్ని సినిమాలకు ఇదే అడ్వాంటేజీగా నిలిచింది. అయితే 'తండేల్'కు ఈ ట్రైలర్ బజ్ తీసుకొస్తుందా? సినిమాకు ఓపెనింగ్స్ ఉంటాయా? లేదా అనేది ట్రైలర్ ఆడియన్స్‌కు నచ్చడం పైనే ఆధారపడి ఉంది.



# 'రాజాసాబ్' తర్వాత సూపర్‌స్టార్‌తో మాళవిక..!

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగులో మొదటి సారి నటిస్తున్న మాళవిక మోహనన్ మరో వైపు తమిళ్, మలయాళ సినిమాల్లోనూ వరుసగా నటిస్తోంది. ఇప్పటికే కోలీవుడ్‌లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు రాజాసాబ్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్ విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ఆమె అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలో నటిస్తున్న మాళవిక మరోవైపు మలయాళ సూపర్ స్టార్, సీనియర్ హీరో మోహన్‌లాల్ సినిమాలో నటించేందుకు కమిట్ అయ్యింది. మోహన్‌లాల్ హీరోగా సత్యన్ అంతికాడ్ దర్శకత్వంలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' సినిమాలో మొదట ఐశ్వర్య లక్ష్మిని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల ఆమె సినిమా నుంచి తప్పుకోవడంతో ఆ స్థానంలో మాళవిక మోహన్‌ను ఎంపిక చేసినట్లుగా దర్శకుడు సత్యన్ ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా చెప్పుకొచ్చారు. అంతే కాకుండా సినిమాను ఫిబ్రవరి 10న ప్రారంభించబోతున్నామని, ఫిబ్రవరి 14 నుంచి మోహన్ లాల్ షూటింగ్‌లో జాయిన్ కానున్నట్లు ఆయన తెలియజేశారు మోహన్‌లాల్, మాళవిక కాంబోలో రూపొందబోతున్న 'హృదయపూర్వం' అనే ఈ సినిమా పూణేలో జరిగే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందబోతుంది. ఈ సినిమాలో చింతా విష్టయ్య, సంగీత్ ప్రతాప్, సిద్దిక్, జనార్ధనన్‌లు నటించబోతున్నారు. పూణెలో సినిమా యొక్క కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు మేకర్స్ చెప్పుకొచ్చారు. మోహన్‌లాల్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. అయితే ఆయన అభిమానులు మాత్రం ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఎదురు చూస్తున్నారు. సత్యన్ 'హృదయపూర్వం' సినిమాను విభిన్నంగా రూపొందిస్తాడనే నమ్మకం అందరిలోనూ ఉంది. అందుకే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. 'రాజాసాబ్' సినిమాకి సంబంధించి మాళవిక మోహనన్ పాత్ర షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. ప్రభాస్‌తో కలిసి ఒక పాటలో ఈమె నటించాల్సి ఉంది. ఆ తర్వాత సినిమా విడుదల సమయంలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉంది. రాజాసాబ్ సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయిన కారణంగానే మోహన్‌లాల్ సినిమాలో మాళవిక మోహనన్ జాయిన్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి. రాజాసాబ్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే ఇక మీదట ఈ అమ్మడికి మరిన్ని పాన్ ఇండియా సినిమాల్లో ఛాన్స్ రావడం ఖాయం. అయితే సీనియర్ హీరో మోహన్‌లాల్‌తో నటించడం వల్ల యంగ్ హీరోలు ఈమెతో నటించేందుకు ఆసక్తి చూపించరేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



# 20 సూత్రాల కార్యక్రమాల అమలును పటిష్టంగా నిర్వహించండి




## లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలు సాధించాలి

### - 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్









నంద్యాల ప్రతినిధి , జనవరి 28, రిపబ్లిక్ న్యూస్ :- స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలు పటిష్టంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని 20 సూత్రాల ఫార్ములా కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, సిపిఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై జిల్లా అధికారులు సమన్వయంతో పటిష్టంగా అమలు చేసి స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు నిర్లక్ష్యం చేసి సరిగ్గా పనిచేయకపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వికసిత్ నంద్యాల జిల్లాగా రూపుదిద్దేందుకు అధికార యంతరంగం కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ కింద 113 కోట్ల రూపాయలకు గాను 92 కోట్లు ఖర్చు పెట్టారని ఇంకా 21 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని నిధులు మురిగిపోకుండా ప్రణాళిక విధంగా ఖర్చు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపోనెంట్ వ్యయంలో తేడాలు ఉన్నందున విచారణ చేయాల్సిందిగా చైర్మన్ జిల్లా కలెక్టర్ ను సూచించారు. ఉపాధి వేతన దారుల కూలీ 300 రూపాయలు అయితే జిల్లాలో సగటున 246 రూపాయలు మాత్రమే వుందని దినసరి సరాసరి రేటును పెంచేందుకు సరైన చర్యలు తీసుకోవాలన్నారు. జల జీవన్ మిషన్ కింద బోర్లపై ఆధారపడకుండా దీర్ఘకాలికంగా నీటి వనరుల లభ్యత ఉందో దాని ఆధారంగా జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 400 కోట్లతో 1568 పనులు ప్రారంభించగా అందులో 1203 పనులు రద్దు చేసిందన్నారు. చేపట్టిన పనుల నాణ్యత పై పరిశీలించాలని చైర్మన్ సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద గ్రామాలలో రహదారి రహదారుల నిర్మాణాల పనులు వేగంగా జరగాలన్నారు. స్వయం సహాయక బృందాల మహిళలను లక్షాధికారులు చేయాలన్న లక్ష్యంతో లక్పతి దీదీస్ పథకంలో భాగంగా జిల్లాలో 86,799 మందిని లక్షాధికారులుగా మార్చేటువంటి కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన సంబంధించి 46,626 గృహాలు మంజూరు కాగా ఇప్పటికీ 27,126 ఇల్లు పూర్తయ్యాయని, పూర్తి చేసిన కాలనీల్లో జీవనానికి అవసరమయ్యేలాగా విద్యుత్, నీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఎం ఏ వై గ్రామీణ ప్రాంతాలలో 12,689 గృహాలకు గాను 2822 పూర్తయ్యాయని, 11680 టీట్కో గృహాలకు గాను పూర్తయిన 5000 గృహాలను లబ్ధిదారులు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వానికి నివేదించి పనులు చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీటి సరఫరా కోసం అమృత్-1 కింద 158 కోట్ల అంచనాలతో కేటాయించిన 98 పనులకు గాను 144 కోట్లు ఖర్చు చేసారని పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత-2 కింద మంజూరైన నిధులను సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను కూడా పూర్తి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో 72,000 గృహాలకు గాను 69 వేల గృహాలు కొళాయి కనెక్షన్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. డోన్ మున్సిపాలిటీలో అమృత్-2 ద్వారా నీటి సరఫరా కోసం 23.56 కోట్లు, బేతంచెర్ల లో 45 కోట్లు కేటాయించారని పనులు వేగవంతం చేసి త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లను ఆదేశించారు.

పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచడంతో పాటు స్వయం సహాయక బృందాల సభ్యులతో అనుసంధానం చేసి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు ఈ పథకం కింద ఇప్పటి వరకు 82,414 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. పీఎం కుసుం ద్వారా నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పథకంపై ప్రత్యేక దృష్టి సాధించాలని చైర్మన్ ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద గత ఐదు సంవత్సరాల్లో నష్టపోయిన రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందలేదన్నారు. ప్రతి యూరియా బ్యాగ్ పై 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లాలో సంవత్సరానికి లచ్చమెట్రీ టన్నుల యూరియా పైన సబ్సిడీ అందుతోందని చైర్మన్ వివరించారు. నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాలను పర్యాటక రంగానికి అనుసంధానం చేసి స్పిరిచువల్ టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నల్లమల్ల అడవులలో వైల్డ్ లైఫ్ సెంచురీ, జంగిల్ సఫారీ కి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని 11300 వీధి వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. పీఎం విశ్వకర్మ 18 రకాల చేతివృత్తుల పనివారలకు కూడా రుణాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రగోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో పనులు లేక కూలీలు వలస వెళుతున్నారని ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో సిద్దేశ్వరం వద్ద కృష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యారేజ్ నిర్మిస్తే సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిలో సుమారు 60 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవచ్చని దీంతో నంద్యాల జిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు సాగు, తాగునీరు అందుతుందన్నారు. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. జిల్లాల పునర్విభజనలో నంద్యాల జిల్లాకు అన్యాయం జరిగిందని అన్ని రంగాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ అధికారికి డైరీ అందజేసిన ప్రజా రిపబ్లిక్ స్టాఫ్ రిపోర్టర్





**కర్నూలు ప్రతినిధి జనవరి 28(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా రిపబ్లిక్ డైరీని సమాచార శాఖ జిల్లా అధికారిణి జయమ్మకు స్టాఫ్ రిపోర్టర్ గంగాథర్ సమాచార శాఖ కార్యాలయంలో అందించారు. ఈసందర్భంగా జయమ్మ ప్రజా రిపబ్లిక్ స్టాఫర్ ను అభినందించారు. మంచి వార్తలు వ్రాసి ప్రజలకు మరింత చేరువకావాలని ఆమె తెలిపారు.

## 17 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

### మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 268 మంది అభ్యర్దులు ఎంపిక.



కర్నూలు ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్) పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు APSP రెండవ బెటాలియన్ లో 17 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ గారు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 569 మంది పురుష , మహిళా అభ్యర్దులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 317 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 126 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 261 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 17 వ రోజు 268 మంది అభ్యర్దులు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో నేటి నుంచి స్పోర్ట్స్ మీట్

మహానంది, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్)బీ
మహానంది సమీపంలోని ఎంసీ
ఫారం వద్ద ఉన్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నేటి నుంచి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డాక్టర్ వీర జయలక్ష్మి, డీఎస్ఏ కరుణ సాగర్ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ ప్రారంభత్సవానికి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం %ఎజ% డాక్టర్ శారద జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. రాష్ట్రంలోని 20 పాలిటెక్నిక్ కళాశాలలో నుంచి విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ కు హాజరు అవుతారని చెప్పారు.

## మహానంది వాసులను వీడని చిరుత భయం



మహానంది, జనవరి 28, (రిపబ్లిక్ న్యూస్)
ఉపాధి పనులకు వెళ్లిన మహిళలకు పని ప్రదేశంలో చిరుత పులి పాదముద్రలు కనిపించడంతో భయంతో వెనుతిరిగి వచ్చిన ఘటన మంగళవారం మహానందిలో చోటు చేసుకుంది. మహానంది సమీపంలో ఉన్న ఓ కాలువలో ఉపాధి పనులకు మహిళలు వెళ్లారు. చిరుత పులి పాదముద్రలు చూసి భయంతో పనులు చేయకుండా తిరిగి వచ్చారు. ఇటీవల చిరుత పులి తరచూ కనిపిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల మహానంది ఆలయ పరిసరాలతో పాటు ఎంసీ ఫారం గ్రామం వద్ద ఉన్న పాలేరు వాగు, ఉద్యాన పరిశోధన స్థానం పరిసరాల్లో తరచూ చిరుతపులి ప్రత్యక్షం అవుతుండటంతో సమీప గ్రామాల ప్రజలు, వ్యవసాయ కూలీలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లో ఇద్దరు మృతి

### 8 మంది పరిస్థితి విషమం



నంద్యాల: ప్రతినిధి జనవరి 28 (రిపబ్లిక్ న్యూస్)
నంద్యాల జిల్లా నంద్యాల మండలంలో తీవ్ర విషాదం నెలకొంది.. నంద్యాల మండలం చాపిరేవులలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి వృద్ధురాలు వెంకటమ్మా, ఆరేళ్ళ బాలుడు పండు మృత్యువాత పడ్డారు. రెండు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.. ఓ ఇంట్లో సోమవారం రాత్రి సమయంలో ఇంట్లో సిలిండర్ సరిగ్గా ఆఫ్ చేయకపోవడంతో.. గ్యాస్ ఇల్లంతా వ్యాపించింది. అయితే, మంగళవారం తెల్లవారుజామున వృద్ధురాలు వెంకటమ్మ లైట్ వేయడంతో ఒక్కసారిగా సిలెండర్ పేలి, మంటలు వ్యాపించాయి. భారీగా శబ్దం చేస్తూ రెండు ఇళ్లు కూలిపోయాయి. మంటల్లో వృద్ధురాలు వెంకటమ్మ(60), ఆరేళ్ల బాలుడు దినేష్(10) పండు అక్కడికక్కడే మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. మంటలను అదుపులోకి తెచ్చి, శిథిలాల కింద చిక్కుకొని మృతి చెందిన బాలుడు పండును బయటికి తీశారు ఫైర్ సిబ్బంది. మరో ఇంట్లో శిథిలాల కింద ఉన్న వెంకటమ్మ బయటికి తీసే ప్రయత్నం చేస్తున్నారు.. స్థానికంగా ఈ ఘటన తీవ్ర కలకలం సృష్టిస్తోంది.. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో.. గ్రామస్తులు భయంతో వణికిపోతున్నారు.. ప్రమాదం గురించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com